RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

శనివారం 27 డిసెంబర్ 2025 quicktodaynews.com




# రోడ్లపై తాగునీరు ఇలా పారాలా..?

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

**పాలకవర్గం లేకపోవడంతో మరింత నిర్లక్ష్యం**

**నెలరోజులైనా సమస్యకు పరిష్కారమేలేదు**

**పీర్జాదిగూడ, డిసెంబర్26 (క్విక్ టుడే న్యూస్)::** ఓవైపు మంచినీరు దొరకక ప్రజలు ఇబ్బందులు పడుతుండగా.. మరోవైపు పైపులైన్ లీకేజీతో రోడ్లపై వృథాగా పోతున్నాయి. తాగునీరు అందడం లేదని పలు కాలనీవాసులు గగ్గోలు పెడుతున్నా.. రోడ్లపై నీరు ఏరులై పారుతోందని బాధపడుతున్నా అధికారులకు మాత్రం ఇవేమీ పట్టవు.. ప్రజా సమస్యలపై వారికి పట్టింపు లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికారుల కన్ను ఎప్పుడూ అ మ్యామ్యాల కు అ ల వాటుప డుతున ్నట్లుగా వస్తున్న వార్తలు ఇది చూస్తే నిజమనే అర్థమవుతోంది. ఇక పాలకవర్గం లేకపోవడంతో మమ్మల్ని అడిగేవారేలేరనే ధీమలో ఇష్టారాజ్యంగా అధికారులు ప్రవర్తిస్తున్నారు.





పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ కృష్ణసాయినగర్ కాలనీలోని రోడ్డు నెంబర్ 3, రోడ్డు నెంబర్ 6లలో దాదాపు నెల రోజులకు పైగా రోడ్డుపై పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథాగా పోతోంది. ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులకు చెబుతున్నా చూసీచూడనట్లు వ్వహర◌ిస్తున్నారు. నీరు వృథాగా పోతుండడం చూసి ఇక్కడి రోడ్డుపై వెళ్లే వారే ఆశ్చర్యపోతున్నారు తప్ప అధికార యంత్రాంగం మాత్రం స్పందించడంలేదు. అయితే ఎస్ ఎన్డీపీ పనుల కారణంగా వాహనదారులు ఇక్కడి నుంచే వెళ్తున్నారు. అయినా ఇబ్బందులు పడుతూనే వెళ్లాల్సిన పరిస్థితి ఏ ర ్పడింది. వాహనాలు వెళుతుండ డ ం కార ణ ంగానే పనులు చేయలేక పోతున్నామని గతంలో అధికార య ంత్రాంగ ం చెప్పింది. అంటే రోడ్డుపై ఎంత నీరు పోయినా ఫర్వాలేదనే రీతిలో అధికారులు ప్రవర్తిస్తున్నట్లు పలువురు కాలనీ వాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ లేకపోయినా కూడా మరమ్మతు పనులు చేయడంలేదంటే అధికారుల నిర్లక్ష్యం ఎంత ఉందో స్పష్టమవుతోందని పేర్కొంటున్నారు. పాలకవర్గం లేకపోవడంతో అధికారులు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని, పైపులైన్ లీకేజీ లేకుండా నియంత్రించాలని వారు కోరుతున్నారు.

